నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
31 జూలై 2024
పేజీలు 8

## రాష్ట్ర విదేశాంగ శాఖ కార్యదర్శి

కేరళ రాష్ట్ర విదేశాంగ శాఖ కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి వాసుకిని నియమించారు. అయితే విదేశాంగ వ్యవహారాలు అనేవి కేంద్ర అధికారాలు. ఏడో షెడ్యూల్‌లోని 246 ఆర్టికల్ ప్రకారం విదేశాంగ వ్యవహారాలు కేంద్ర జాబితాలో ఉంది. కేరళ చేసిన తాజా నియామకం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

## అంతర్జాతీయం

**సామాజిక-ఆర్థిక మండలి**

- రాజస్థాన్‌లో గిరిజనులు వినియోగిస్తున్న సుస్థిర వ్యవసాయ విధానాలను ఐక్యరాజ్య సమితికి చెందిన ఉన్నత రాజకీయ వేదిక ప్రశంసించింది. సామాజిక-ఆర్థిక మండలికి చెందిన ఈ వేదిక సమావేశంలో గిరిజనుల వ్యవసాయ పద్ధతిపై సుదీర్ఘంగా చర్చించారు. స్థానికంగా విత్తనాలు ఉత్పత్తితో పాటు జల సంరక్షణ, మిశ్రమ వ్యవసాయ పద్ధతులతో భూమి కోతకు గురికాకుండా చూడటం తదితర అంశాలను పాటిస్తూ గిరిజనులు సుస్థిర వ్యవసాయం దిశగా వెళుతున్నారని ఐక్యరాజ్యసమితి ప్రశంసించింది.



**ఇంటర్నేషనల్ సీ బెడ్ అథారిటీ**

- క్లేరియాన్-క్లిప్పర్‌టోన్ అనే ప్రదేశంలో అనేక ఖనిజాలున్న నేపథ్యంలో వాటి అన్వేషణకు ఇంటర్నేషనల్ సీ బెడ్ అథారిటీతో భారత్ అనుమతి కోరింది. ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో హవాయ్, మెక్సికో మధ్య ఉన్న విశాలమైన ప్రదేశం ఇది. మాంగనీస్, నికెల్, కాపర్, కోబాల్ట్ తదితర ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి.

**ద్వైపాక్షిక సంబంధాలు**

- వ్యవసాయ రంగంలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్, మలేషియా నిర్ణయించాయి. ముఖ్యంగా పామాయిల్ సాగులో ఇరు దేశాల్లో డిజిటల్ పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. పామాయిల్ ఉత్పత్తి, మార్కెటింగ్ వ్యవస్థల్లో కూడా ఈ సహకారాన్ని విస్తరించనున్నారు.

**కార్బన్ ఫైబర్ రైలు**

- కార్బన్ ఫైబర్‌తో రూపొందించిన రైలును ప్రపంచంలో తొలిసారి చైనాలో ఆవిష్కరించారు. సంప్రదాయ రైళ్లతో పోలిస్తే బరువు తక్కువ ఉండటంతో పాటు శక్తి వినియోగం



కూడా ఈ రైళ్లలో తక్కువగా ఉంటుంది. చైనాలోని తూర్పు ప్రాంతం అయిన షెడాంగ్‌లో క్వింగాడోలో సెల్రోవో 1.0 పేరుతో ఈ రైలు ఆవిష్కరణ జరిగింది.

**ఉగ్రవాద సంస్థ**

- యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనా రిఫ్యూజీస్ అనే సంస్థను ఉగ్రవాద సంస్థగా ఇజ్రాయెల్ పార్లమెంట్ ప్రకటించింది. ఆ దేశ శాసన వ్యవస్థ ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

**ఐవరీ కోస్ట్**

- ఐక్యరాజ్యసమితి జల ఒప్పందంలో ఐవరీ కోస్ట్ చేరింది. 1992లో ఈ ఒప్పందం కుదిరింది. 1996లో అమల్లోకి వచ్చింది. ఒక దేశం నుంచి మరో దేశానికి ప్రవహించే నదుల్లో జల వాటాలకు సంబంధించిన ఒప్పందం ఇది. ఇందులో భారత్ ఇప్పటి వరకు చేరలేదు. అయితే ఇందులోని నియామవళిని వినియోగించుకొని పాకిస్థాన్‌తో కుదిరిన సింధూ నది జలాల ఒప్పందాన్ని భారత్ కుదుర్చుకుంది.

## క్రీడలు

**ఈ-స్పోర్ట్స్**

- తొలిసారి ఈ-స్పోర్ట్స్ గేమ్స్‌ను 2025లో సౌదీ అరేబియాలో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ ప్రకటన చేసింది. ఇందుకు సౌదీ అరేబియాకు చెందిన నేషనల్ ఒలింపిక్ కమిటీతో ఒప్పందం కుదిరింది.




**అభినవ్ బింద్రా**

- ఒలింపిక్స్‌కు చేసిన సేవలకు భారత్‌కు చెందిన అభినవ్ బింద్రాకు 'ఒలింపిక్ ఆర్డర్' అవార్డ్ దక్కింది. ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ దీన్ని ప్రదానం చేయనుంది. 1975లో ఈ అవార్డును ఏర్పాటు చేశారు. దీన్ని పొందిన తొలి భారతీయుడు అభినవ్ బింద్రా. 2008లో బీజింగ్‌లో నిర్వహించిన ఒలింపిక్స్‌లో ఆయన బంగారు పతకాన్ని సాధించాడు. వ్యక్తిగత విభాగంలో భారత్ నుంచి బంగారు పతకాన్ని సాధించిన తొలి భారతీయుడు అతడు. ప్రస్తుత ఒలింపిక్స్‌లో ఆయన భారత్ తరఫున ఒలింపిక్స్ జ్యోతిని పట్టుకున్నారు.

**నీతా అంబానీ**



- ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ 142వ సమావేశానికి భారత దేశం నుంచి నీతా అంబానీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు. ఆమె తొలిసారి 2016లో ఐవోసీకి ఎన్నికయ్యారు. 2023లో భారత్‌లో ఐవోసీ సమావేశం నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

**ఒలింపిక్స్‌లో భారత్**

- జూలై 26న ప్రారంభమైన ఒలింపిక్స్‌లో భారత్ నుంచి 117 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఇందులో 24 మంది సైనిక సేవల్లోని వాళ్లు. ఇద్దరు మహిళా సైనికాధికారులు కూడా ఉన్నారు. వారు జైస్మిన్ లంబోరియా, రితికా హుడా.

## జాతీయం

**సింధు-సరస్వతి నాగరికత**

- ఆరో తరగతి ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. హరప్పా నాగరికత అనే వ్యక్తీకరణ ఉన్న ప్రదేశాల్లో సింధు-సరస్వతి నాగరికత అని చేర్చారు. రాఖీఘరి, గన్వేరివాలా తదితర నగరాలు సరస్వతి నది ఒడ్డున ఉన్నాయని తాజాగా ప్రవేశపెట్టిన పుస్తకాల్లో రాశారు. ఇది రుతు ఆధారిత నది అని దీనికి ఘగ్గర్ అనే పేరు ఉందని, పాకిస్థాన్‌లో దీన్ని హక్రా అనే పేరుతో పిలిచారని పుస్తకంలో పేర్కొన్నారు.

**శివాజీ ఆయుధం**

- బీజాపూర్ సుల్తాన్ సైనిక జనరల్ అఫ్జల్ ఖాన్‌ను చంపేందుకు శివాజీ వినియోగించిన ఆయుధం భారత్‌కు తిరిగి వచ్చింది. ఇది లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో ఉంది. మహారాష్ట్ర ప్రభుత్వం కృషితో దీన్ని భారత్‌కు అప్పగించారు. 350 సంవత్సరాల కిందట ఇది లండన్ మ్యూజియానికి చేరింది.

**సౌర భవనాలు**

- అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై 2025 నాటికి పీఎం సూర్య ఘర్ యోజన అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. సీఏపీఈఎక్స్ లేదా రెస్కో పద్ధతిలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను అందుబాటులోకి తేనున్నారు.



**ఆర్టీఈ కోటా అమలుకు ఆదేశం**

- ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమల్లో భాగంగా పేద వర్గాలకు 25% సీట్లు తప్పనిసరిగా ఇవ్వాలని బాంబే హైకోర్టు ఆదేశించింది. ఈ చట్టం అమలుకు ప్రైవేట్ పాఠశాలలకు మినహాయింపును అందిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేసింది. ఈ మినహాయింపు ఆర్టికల్ 21ఏ ను ఉల్లంఘించడమే కాకుండా, చట్టంలోని 12(1) (సి)ని కూడా ఉల్లంఘించిందని కోర్టు పేర్కొంది.

**కొండచరియల ప్రమాద అంచనా**

- కొండ చరియలు విరిగిపడే ప్రమాదానికి సంబంధించిన అంచనాను ముందస్తుగా తెలుసుకొనేందుకు ఒక కొత్త కేంద్రాన్ని కోల్‌కతాలో ప్రారంభించారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ, సంబంధిత కార్యాలయాలు, ప్రజలకు ప్రమాదాలకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వడం ద్వారా ప్రాణ నష్టం జరగకుండా చూస్తుంది. భూసంకేత్ అనే వెబ్ పోర్టల్‌తో పాటు భూస్ఖలన్ అనే మొబైల్ యాప్ ద్వారా సమాచారం ఇస్తుంది.

## తెలంగాణ

**ఆరోగ్యశ్రీలో మార్పులు**

- ఆరోగ్యశ్రీ ప్యాకేజీ ధరలను పెంచడంతో పాటు కొత్తగా 163 చికిత్సలను చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీలో 1672 చికిత్సలు ఉన్నాయి. అందులో 1375 చికిత్సలకు సంబంధించిన ప్యాకేజీలను పెంచారు. మరో 297 చికిత్సలను యథాతథంగా ఉంచారు. ఏటా ఈ చికిత్సలతో ప్రభుత్వంపై పడే భారం రూ. 600 కోట్లు.

**చిన్న కాళేశ్వరానికి ఆమోదం**

- ముక్తేశ్వర్ ఎత్తిపోతల పథకానికి సాంకేతిక-ఆర్థిక మనుగడ (టెక్నో-ఎకనామిక్ వయబిలిటీ)కు జల్‌శక్తి శాఖ సలహా కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకే చిన్న కాళేశ్వరం అని పేరు ఉంది.

**రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం**


- సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన తెలంగాణ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించే రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అర్హులైన ఒక్కో అభ్యర్థికి రూ. లక్ష సాయం చేస్తారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ దీన్ని అమలు చేయనుంది.

**అందెశ్రీ**

- శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయం ఏటా ప్రదానం చేసే మహాకవి దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారాన్ని ఈ ఏడాది అందెశ్రీకి ఇచ్చారు.

**చేనేత కళాకారుడికి గుర్తింపు**

- జాతీయ స్థాయిలో తెలంగాణ చేనేత ఘన తను చాటినందుకు కర్నాటి ముఖేశ్‌కు జాతీయ చేనేత పురస్కారం దక్కింది. ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంకు చెందినవారు.



**యాకూబ్**

- తెలంగాణ సారస్వత పరిషత్ ఏటా ప్రదానం చేసే డాక్టర్ సీ నారాయణరెడ్డి సాహిత్య పురస్కారాన్ని 2024కు ప్రముఖ కవి డాక్టర్ యాకూబ్ ఎంపిక చేశారు.

## రోజులు-ప్రాధాన్యం

**జూలై 26**

- కార్గిల్ విజయ దినోత్సవం. ఈ ఏడాదితో ఈ యుద్ధం ముగిసి 25 సంవత్సరాలు గడిచింది. లద్దాఖ్‌లోని జిల్లానే కార్గిల్. పాకిస్థాన్ నుంచి కొందరు ఉగ్రవాదులు ఈ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడటంతో భారత సైనికులు వారిని అక్కడి నుంచి తరిమేశారు.

**జూలై 24**

- దేశంలో ఆదాయపు పన్ను రోజుగా నిర్వహిస్తారు. ఇది ఒక ప్రత్యక్ష పన్ను. భారత ఆర్థిక చరిత్రలో ఈ పన్ను కీలకంగా మారింది.

**జూలై 20**




- అంతర్జాతీయ చదరంగ రోజు. అలాగే అంతర్జాతీయ చంద్రుడి రోజుగా కూడా నిర్వహిస్తారు. అంతర్జాతీయ చెస్ సమాఖ్యను (ఫిడే) 1924 జూలైలో ఏర్పాటు చేశారు. అందుకే ఈ రోజును చదరంగ రోజుగా జరుపుతారు. అలాగే 1969, జూలై 20న తొలిసారి చంద్రుడిపైకి మానవుడు కాలు మోపాడు. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్ చంద్రుడిపై నడిచారు. అమెరికాకు చెందిన అపోలో 11 అనే అంతరిక్ష నౌక ద్వారా వీరు చంద్రుడిపైకి చేరుకొన్నారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411



## వార్తల్లో వ్యక్తులు

**రామ్‌చరణ్**



- ఈ ఏడాది మెల్‌బోర్న్‌లో జరగనున్న భారత అంతర్జాతీయ సినీ ఉత్సవానికి ముఖ్య అతిథిగా రామ్‌చరణ్ హాజరు కానున్నారు. భారత కళ-సంస్కృతి రాయబారి అనే అవార్డును కూడా ఆయన ఇందులో స్వీకరించనున్నారు.

**భిభూతి భూషణ్ నాయక్**

- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా భిభూతి భూషణ్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ పదవిని చేపట్టనున్న 67వ వ్యక్తి ఆయన.

**మనోజ్ సోని**

- యూపీఎస్‌సీ చైర్మన్ మనోజ్ సోని తన పదవికి రాజీనామా చేశారు. 2029 వరకు ఆయన పదవీ కాలం ఉంది. అయితే వ్యక్తిగత కారణాల వల్ల ఆయన పదవీ విరమణ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ఆయన తన రాజీనామాను రాష్ట్రపతికి పంపారు. చైర్మన్, సభ్యులను కూడా భారత రాష్ట్రపతే నియమిస్తారు.

**సుప్రీత**

- సైనిక వైమానిక రక్షణ అధికారి సుప్రీత సియాచిన్ హిమానీ నదంలో నియమితులయ్యారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధ క్షేత్రంలో నియమితులైన తొలి మహిళా సైనికాధికారి ఆమె. మహిళా సాధికారతలో భాగంగా ప్రతిభ ఉన్న సుప్రీత తను సైనిక విభాగం ఎంపిక చేసింది.

